CGC – Career Guidelines Cell.

తెలుగు విభాగం – మార్గదర్శకత్వం

లక్ష్యం:

డిగ్రీ స్థాయి వరకు తెలుగు భాషను బోధనా అంశంగా అభ్యసించిన విద్యార్థులకు ఉన్నత విద్య మరియు ఉద్యోగ ఉపాధి రంగాలలో గల అవకాశాలను విషదపరచుట.

నిర్వహణ తేదీ:

12మార్చ్,2020

వివరణ:

భారతదేశంలో ఎక్కువగా మాట్లాడే ద్రవిడ భాష తెలుగు. తెలంగాణ అధికార భాష తెలుగు భాష. విలువలు ,నమ్మకాలు మరియు ఆచారాలను కమ్యూనికేట్ చేసే సాధనం భాష.

" దేశభాషలందు తెలుగు లెస్స" అని శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. చక్కని పలుకుబడులకు, నుడికారములకు తెలుగు భాష పుట్టినిల్లు .తెలుగు భాష సంగీతానికి అనువైన అజంతా భాష.Italian of the East గా పేరుగాంచిన భాష తెలుగు. నిజమైన భావ ప్రేరేపణ, ప్రగతి మాతృభాష వల్లనే వస్తుందని గాంధీజీ పేర్కొన్నాడు. మాతృభాషలో తెలుగు భాష ద్వారా విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాలలో ఉన్నతి పొందడం కోసం EEE ద్వారా ఏఏ అవకాశాలు ఉన్నాయో విద్యార్థులకు తెలుపుటకు తెలుగు విభాగాధిపతి శ్రీమతి M. సుధాసింధు విద్యార్థులకు ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది .ప్రస్తుత కాలంలో భాషా ప్రాధాన్యతను పత్రిక, మీడియా, రంగాలలో భాష ప్రాధాన్యతను వివరిస్తూ, పత్రికా,మీడియా, రచనా ,ప్రింటింగ్,పరిశోధన,పబ్లిషింగ్, బోధన రంగాలలో విద్యార్థులకు గల ఉన్నత విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వివరించడం జరిగింది.

EEE ద్వారా ఉన్నత విద్య (Education), ఉద్యోగ(Employability), ఉపాధి (Enterpreneur) రంగాల్లో ఏ విధమైన అవకాశాలు ఉన్నాయో క్రింద తెలపడం జరిగింది.

## Education

1. MA Telugu literature

2.MPhil

3.PH.d

4.B.ED

5.language pandits

6.vocational training

7.Comparative literature.

## Employability

1.Teacher/ lecturer/ professor

2.Trancriptor/Typist

3.CCC customer

4.BPO/Tele sellers

5.Content writer/Co-ordinator

6.Medical representativers

7.Editor/writer

8.Translater and Other language services

9.literary agent - who represent writers

10. Research associate

11.Journalist

12.poets/ story writer/ novel writer

13.Tourism

14.TV channels

15.Print media

16.Advertising companies /agencies

17.Telugu coordinator

18.Public Relation officer

19.Interpreter

## Entrepreneurship

1.Book publishers

2.Coaching for subject related exams

3.freelancing agencies.

### విద్యార్థి స్పందన:

విద్య ఉద్యోగ ఉపాధి రంగములలో (EEE) మాతృభాషకు గల అవకాశాలను తెలుసుకొని, విద్యార్థులు భవిష్యత్తు కోర్సును ఎంచుకునుటలో స్పష్టత ఏర్పరచుకున్నారు.

### పాల్గొనిన విద్యార్థినిలు:

డిగ్రీ తృతీయ సంవత్సరం: MPCS విద్యార్థినిలు

MBZC విద్యార్థినిలు

B.Com విద్యార్థినులు




## 2.మార్గదర్శకత్వం-ఉన్నత విద్యా అవకాశాలు:

**లక్ష్యము:**

డిగ్రీ స్థాయి విద్యార్థులకు తెలుగు భాష సాహిత్యాలపరంగా ఉన్నత అవకాశాలను గురించి అవగాహన కల్పించుట.

**నిర్వహణ తేదీ:**

19 నవంబర్ 2022.

**వివరణ:**

వృత్తిరీత్యా తెలుగు అధ్యాపకుడిగా పని చేస్తూ ,సాహిత్య రచనలు చేయడం ప్రవృత్తిగా పేరొందిన ప్రముఖ కవి-వ్యాసకర్త సామల కిరణ్ గారు.TMRJC రామగుండం కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తూ దేశభక్తి, ప్రబోధాత్మక "భరతపుత్ర శతకం", సమరసత శతకం, నైతిక శ్రీ వికాస సూత్రాలు ,సమరసితదివిటీలు వంటి ముద్రిత రచనలతో పాటు అనేక రచనలు చేశారు .పద్మకవి, స్వచ్ఛ ప్రేమికుడు, రాజశ్రీ సాహిత్య విక్రమార్క వంటి పురస్కారాలను కూడా పొందారు.

సామల కిరణ్ గారు నవంబర్ 19, 2022న కకళాశాలలో"ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి" పురస్కరించుకొని మహిళా సాధికారత ఔన్నత్యాన్ని వివరించడంతో పాటు, తెలుగు సాహిత్యంలో ఉన్నత విద్య ,ఉద్యోగం, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. సాహిత్యంలో వివిధ ప్రక్రియలు, వాటి ద్వారా అనేక నైపుణ్యాలు పెంచుకోవడం ద్వారా పుస్తక రచనతో పాటుగా వివిధ ఉద్యోగ ఉపాధి అవకాశాలను ఏ విధంగా పొందవచ్చునో వివరించారు.

**విద్యార్థుల స్పందన:**

విద్యార్థులు తెలుగు సాహిత్య రచనలు చేయడం ద్వారా కల లాభాలను తెలుసుకున్నారు తెలుగులో గల ఉన్నత విద్య ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలను తెలుసుకొని తెలుగు సాహిత్యం పట్ల అభిలాషను



పెంచుకున్నారు.

## 3. భాషాత్మక సమాలోచన.

లక్ష్యము:

డిగ్రీ స్థాయి వరకు తెలుగు భాషను బోధన అంశంగా అభ్యసించిన విద్యార్థులకు ఉన్నత విద్య మరియు ఉద్యోగ ఉపాధి రంగాలలో కల అవకాశాలను విశదపరచుట

**నిర్వహణ తేదీ:**

November 21,2023.

**వివరణ:**

"పేదవారికి అక్షరమే పెన్నిధి, విద్యార్థులను ఆ సన్నిధికి చేర్చుట నిరంతర బోధనా విధి." అనే సంకల్పంతో వ్యక్తిత్వ వికాస సేవ కోసమే అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ, భాషా సంస్కృతి పై అభిరుచితో హై స్కూల్ స్థాయి నుంచి రచనలు చేస్తూ, జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణలు చేశారు డాక్టర్ మట్ట సంపత్ కుమార్ రెడ్డి గారు.తెలంగాణ భాష అస్తిత్వంపై మక్కువతో" తెలంగాణ కథ స్థానికత" అనే అంశంపై తన పరిశోధనా వ్యాసంగాన్ని పూర్తి చేశారు.

డాక్టర్ సంపత్ కుమార్ రెడ్డి గారు మాతృభాష యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ శిశువు పెరుగుదలకు అమ్మపాలు ఎంత అవసరమో వ్యక్తిత్వ వికాసానికి మాతృభాష అంతా అవసరం అని పేర్కొన్నారు. నిజమైన భావప్ ప్రేరణ ప్రగతి మాతృభాష వాళ్ళని లభిస్తాయని పేర్కొన్నారు.

డా.మట్ట సంపత్ కుమార్ రెడ్డి గారు విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలను గురించి వివరిస్తూ, మాతృభాషపై పట్టు సాధించడం ద్వారా పత్రిక మరియు మీడియా రంగంలో పెరుగుతున్న ఆదరణ వివిధ ఉద్యోగాలకు అర్హత గురించి వివరించారు. తెలంగాణ భాష పై పట్టు పెంచుకోవడం వలన సాహిత్య రంగంలో ఏ విధంగా అవకాశాలను సొంతం చేసుకోవచ్చు వివరించారు. తెలంగాణ పదకోశం ,నుడికారాలు ,జాతీయాలు ,సామెతలు నేర్చుకోవడం ద్వారా పత్రిక మరియు మీడియా రంగాలలోనూ సాహిత్య రచనలలోనూ విభిన్న అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకోవచ్చు తెలిపారు.

**విద్యార్థి ప్రతిస్పందన:**

మాతృభాషలో విద్యార్జన వలన కలిగే ఉపయోగాలను, అవకాశాలను వివరిస్తూ డాక్టర్ మట్ట సంపత్ కుమార్ రెడ్డి గారు చేసిన ప్రసంగం విద్యార్థులను ఉత్తేజితలను చేసింది. విద్యార్థులు మాతృభాష విశిష్టతను, ఔన్నత్యాన్ని గుర్తించి విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను తెలుసుకొని ఉన్నత విద్యలో తెలుగు సబ్జెక్టును ఎంచుకోవడంలో ఆసక్తిని ప్రదర్శించారు.



GURUKULAM
Aspire Acquire Inspire
తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల
సిరిసిల్ల.
తెలుగు శాఖ ఆధ్వర్యంలో
GOVERNMENT OF TELANGANA
"భాషాత్మక సమాలోచన"
విద్య-ఉద్యోగ-ఉపాధి కల్పనలో
తెలుగు భాష పాత్ర
వక్త
డా. మట్ట సంపత్ కుమార్ రెడ్డి
అసోసియేట్ ప్రొఫేసర్ , తెలుగు శాఖ
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,
కరీంనగర్.
కే.రజనీ
ప్రధానోపాధ్యాయులు
TTWRDC(W)
సిరిసిల్ల
నిర్వహణ
తెలుగు శాఖ
T,T,W,R,D,C (W)
సిరిసిల్ల.
అధ్యక్షత
M. సుధా సింధు
N. శాలిని
తేదీ
21-11-2023
ttwrdcgirls.siricilla@gmail.com




SIRICILLA
GPS Map Camera
Google
Thangallapalli, Telangana, India
survey no, 79, Lakshmipuram Rd, behind Govt hospital, Thangallapalli, Telangana 505405, India
Lat 18.368695°
Long 78.820773°
21/11/23 05:58 PM GMT +05:30




GPS Map Camera
Google
Thangallapalli, Telangana, India
9R89+JCQ, Thangallapalli, Telangana 505405, India
Lat 18.368351°
Long 78.820676°
21/11/23 04:31 PM GMT +05:30